# Visit of Minister of State for External Affairs Shri V. Muraleedharan to the Republic of Senegal for the 3rd Joint Commission Meeting

November 06, 2021

## 3వ జాయింట్ కమిషన్ సమావేశం కోసం విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ రిపబ్లిక్ ఆఫ్ సెనెగల్ పర్యటన

నవంబర్ 06, 2021

1. విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీ వి. మురళీధరన్ (వీఎం), రిపబ్లిక్ ఆఫ్ సెనెగల్‌లో అధికారిక పర్యటన జరిపారు. దాకార్‌లో 2021 నవంబర్ 4-5 తేదీల్లో జరిగిన మూడవ భారత్-సెనెగల్ జాయింట్ కమిషన్ సమావేశానికి (జేసీఎం) ఆయన సహాధ్యక్షత వహించారు.

2. ఈ పర్యటన సందర్భంగా, రిపబ్లిక్ ఆఫ్ సెనెగల్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ మ్యాకీ సాల్‌ను ఎంఓఎస్ కలుసుకున్నారు. భారత్-సెనెగల్ మధ్య నెలకొన్న సంబంధాల ప్రత్యేక స్వభావాన్ని అధ్యక్షుడు మ్యాకీ సాల్ నొక్కిచెప్పారు అలాగే పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు భారత్‌తో కలిసి పనిచేయడాన్ని కొనసాగించడానికి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. జేసీఎంలో ముఖ్యంగా ఆరోగ్యం, ఇంధనం, రైల్వేలు, మైనింగ్, రక్షణ, అభివృద్ధి భాగస్వామ్యం తదితర రంగాల్లో జరిగిన చర్చల గురించి సెనెగల్ అధ్యక్షునికి ఎంఓఎస్ వివరించారు. 2015 అక్టోబర్‌లో జరిగిన భారత్-ఆఫ్రికా ఫోరమ్ సదస్సులో అలాగే 2017 మే నెలలో గాంధీనగర్‌లో జరిగిన ఆఫ్రికా అబివృద్ధి బ్యాంక్ 52వ వార్షిక సమావేశంలో పాల్గొనేందుకు అధ్యక్షుడు మ్యాకీ సాల్ భారత్‌లో జరిపిన పర్యటనలను ఎంఓఎస్ (వీఎం) హృదయపూర్వకంగా గుర్తుచేసుకున్నారు.

3. విదేశీ వ్యవహారాలు మరియు సెనెగల్ ప్రవాసీయుల మంత్రి శ్రీమతి ఐసాటా టాల్ సాల్‌తో కలిసి జేసీఎంకు ఎంఓఎస్ (వీఎం) సహాధ్యక్షత వహించారు. వ్యాపారం మరియు వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఇంధనం, వ్యవసాయం, రైల్వేలు, రక్షణ మరియు భద్రత, విద్య మరియు సంస్కృతి, అభివృద్ధి భాగస్వామ్యం, దౌత్య, మరియు భారతీయ పౌరులకు సంబంధించిన అంశాలతో సహా పరస్పర ప్రయోజనం కలిగిన అన్ని రంగాలపై ఇరు పక్షాలు చర్చలు జరిపాయి. ఈ రంగాల్లో సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి ఇరు పక్షాలు అంగీకారం తెలిపాయి.

4. ఈ పర్యటన సందర్భంగా రెండు అవగాహన ఒప్పందాల (ఎంఓయూలు)పై సంతకాలు జరిగాయి. ఆరోగ్యం మరియు ఔషధ రంగంలో సహకారం అలాగే సెనెగల్ దౌత్యవేత్తలకు శిక్షణకు సంబంధించిన ఎంఓఎయూలు ఇందులో ఉన్నాయి. భారత్ మరియు సెనెగల్ మధ్య దౌత్య సంబంధాలకు 60వ వార్షికోత్సవానికి గుర్తుగా సెనెగల్ విదేశాంగ మంత్రితో కలిసి స్మారక స్టాంపును ఎంఓఎస్ విడుదల చేశారు.

5. ఈ పర్యటన సందర్భంగా, దాకార్‌లో ఉన్న పునరుజ్జీవనోద్యమ (రినైజెన్స్) స్మారక కట్టడాన్ని ఎంఓఎస్ సందర్శించారు అలాగే మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దాకార్‌లో ఉన్న సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ అండ్ టెక్నాలజీ (సీఈడీటీ)ని కూడా ఆయన సందర్శించారు. దీన్ని భారతీయ గ్రాంట్ సహాయంతో నిర్మించారు. దాకార్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులతో ఎంఓఎస్ సంభాషించారు అలాగే దీపావళి వేడుకల సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

6. ఇరు దేశాల మధ్య 60 ఏళ్లుగా కొనసాగుతున్న దౌత్య సంబంధాలను ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలన్నింటి విషయంలోనూ సుస్థిరం చేసుకోవడానికి, అలాగే భవిష్యత్తు సంప్రదింపుల కోసం రోడ్ మ్యాప్‌ను రూపొందించడానికి ఎంఓఎస్ సెనెగల్ పర్యటన దోహదం చేసింది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 05, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.